


ఆంధ్రదేశంలో అదొక మారుమూల టౌను. మామూలు ఊళ్ళలాగే బస్సులతో, దుమ్ము రోడ్లతో, హారను శబ్దాలు రణగొణ ధ్వనులతో క్రిక్కిరిసి ఉండేదా వూరు.

ఆ ఊర్లోనే ఓ మారుమూల గల్లీలో రాజీవ్ తన అమ్మానాన్నలతో వుంటున్నాడు. ఓ నాలుగేళ్ళ చెల్లెలు కూడా. ఏడవ తరగతి చదువుతున్నాడు. అన్నింటిలోనూ ఫస్టన వుండేవాడు రాజీవ్.

అటు టీచర్లూ, ఇటు ఇంటిచుట్టు పక్కల వాళ్ళు ఎంతో మెచ్చుకునేవారు రాజీవ్‌ను, అతడి ప్రవర్తనను.

ఇంతమంది మెచ్చుకుంటున్నా అతణ్ణి ఏదో అసంతృప్తి ఎప్పుడూ నీడలాగా వెంటాడుతుండేది. ఓ శెలవు రోజు న్యూస్ పేపరు చూస్తున్నాడు. ఓ మూలవార అతణ్ణి ఎక్కువ ఆకర్షించింది.

# రమణజీవి

## 'అడవి లోని రాగం'



దూరాన ఏవో రెండు దేశాల మధ్య యుద్ధం ఫోటోల్తో సహా ప్రచురించారు.

గాయపడి రక్తం వోడుతూ పడివున్న సైనికులు చేతులు కాళ్ళు తెగి, పక్కన భార్య, తల్లి ఏడుస్తూ ఇద్దరు చిన్నపిల్లలు అర్థంకాక ఏడవాల్నా' వొద్దాని అయోమయస్థితిలో.

రాజీవ్ మనసంతా వొకసారిగా కుంచించుకుపోయింది. కడుపులో దేవినట్టయింది. వెంటనే నాన్ననడిగాడు.

నాన్న యుద్ధమంటే ఏమిటి?"

నాన్నా ఓ నిమిషం ఆలోచించి "చెప్పినా నీకిప్పుడే అర్థంకాదు రాజీవ్" అన్నాడు.

"ఊహూ.... చెప్పు పర్లేదు నాక్కావాలి!" మొండిగా అన్నాడు.

"సరే అయితే' అని నాన్న చెప్పడం ప్రారంభించాడు.

"చూడు రాజీవ్ ప్రపంచంలో ఎన్నో దేశాలున్నాయి కదా:"

"అవును."

"ఆ: ఆ దేశాల్లో కొన్ని ఇతర్ల దేశాన్ని కూడా ఆక్రమించుకుని తాము బలపడాలని ప్రయత్నం చేస్తాయి. ఆ ప్రయత్నాన్నే 'యుద్ధం' అంటారు."

"బలపడ్డం ఎందుకూ?" ఎదురుప్రశ్న వేశాడు రాజీవ్.

"ఇంకా ఎక్కువ ధనం సంపాదించడానికి, ప్రపంచంలో ఎక్కువ కీర్తి ప్రతిష్ఠల్ని పొందడానికి, తమ నాగరికతని, మతాన్ని విస్తరింపజేసుకోవడానికి."

"అవన్నీ ఎందుకు నాన్నా?" రాజీవ్ ప్రశ్నించాడు తిరిగి.

నాన్న కాసేపు తికమకపడ్డాడు. నీకర్థంకాదులే అనడానికి రాజీవ్ వదలడని తెలుసు.

"మనిషికి అదొక సంతోషం బాబూ. తనను, తన మతాన్ని, తన అభిప్రాయాల్నే అందరూ అంగీకరించాలని, అలాగే నడుచుకోవాలని."

"మరయితే అందరూ అలాగే అనుకుంటారుగా. అయినా అది సంతోషమెట్లా అవుతుంది నాన్నా ఇది చూడు. ఇదేనా సంతోషం?" ఆవేశంతో రాజీవ్ పెదాలు వణికాయి. పేపరులో ఫోటోలు చూసి రాజీవ్ ముఖంలోకి చూశాడు.

ఆవేశంతో రాజీవ్ ముఖం ఎర్రబడింది. కళ్ళనిండా నీళ్ళు నాన్న రాజీవ్‌ని గుండెల కదుముకున్నాడు.

"రాజీవ్: నీ చివరి ప్రశ్నకు జవాబు చెప్పేంత ఎత్తులో లేదు బాబూ ఈ ప్రపంచం.

దీన్నిండా వొట్టి కుళ్ళు, చెత్త, మూర్ఖత్వం తప్ప ఇంకేమీ లేవు. ఈ నా గ రి క త, సైన్సు, ఫ్యాషన్లు అన్నీ వొట్టి వేషాలు!

నాన్నలోనూ ఆవేశం పొంగిపొర్లింది.

అయినా రాజీవ్ తృప్తి పళ్ళేదు. వెంటనే తన సోషల్ టీచరింటికి వెళ్ళేడు. తిరిగి అదే విధంగా ప్రశ్నించాడు.

వూహుఁ. జవాబు శూన్యం.

తన ప్రశ్నకి జవాబు దొరక్కపోయే టప్పటికి రాజీవ్ అ శాం తి మామూలుకంటె ఇంకా అధికమయింది.

రాత్రి అయింది. అన్నం కూడా సయించ లేదు. వొక్కడూ కానుగ చెట్టు కింద మంచం మీద పడుకుని ఆలోచిస్తున్నాడు.

ఆకాశంలో వెన్నెల విరగ కాస్తోంది. చిన్న చిన్న నువ్వుల్లా చుక్కలు.

గాలి చల్లగా వుండుండి రాజీవ్‌ను పుల కరింపజేస్తోంది. తన పక్కన అమాయకంగా పడుకున్న చెల్లెలి బుగ్గ వెన్నెల్లో మెరుస్తోంది.

మెల్లిగా రాజీవ్ చెల్లెలి బుగ్గల్ని నిమిరాడు.

హఠాత్తుగా అన్పించింది. ఒకవేళ ఇక్కడా యుద్ధం వొస్తే....నాన్న చచ్చిపోతే....!

ఏడుస్తున్న అమ్మని, చెల్లెల్ని వూహించలేక పోయాడు. పిచ్చిపట్టినట్టు మంచం మీద లేచి కూర్చున్నాడు. పిడికిళ్ళు బిగుసుకున్నాయి.

యుద్ధాల్ని ఆపాలి....ఎలా??ఎలా???ఎలా???

ఎంత తలబాదుకుని ఆలోచించినా జవాబు దొరకలేదు. ఇంకెవరూ జవాబు చెప్పలేరని, ఇక జవాబు దొరకదని తేలిపోయింది.

అర్ధరాత్రి అయిందన్నట్టు ఠాణాలో గంట మ్రోగింది. అంతా నిశ్శబ్దం. కానుగ చెట్టులో కీచురాళ్ళు మాత్రం అరుస్తున్నాయి. ఎక్కడో కుక్క మొరిగిన చప్పుడు. మెల్లిగా మంచం మీదనుంచి నీడలాగా లేచి కూర్చున్నాడు రాజీవ్. చెల్లెల్ని ఓసారి ముద్దుపెట్టుకొని అమ్మా నాన్న మంచం దగ్గిర నిలబడి వాళ్ళకేసి తదేకంగా చూశాడు. అయినా దృఢంగా నిశ్చయించు కున్నట్టు కన్నీళ్ళు తుడుచుకుంటూ మెల్లగా అడుగులేసుకుంటూ అడవిదారి పట్టాడు.

బుద్ధుడు అతని మనసులో మెదులుతున్నాడు. బుద్ధుడూ ఇంతేగదా....! ప్రపంచంలో దుఃఖాన్ని నివారించడానికి రాజ్యాన్ని, భార్యనీ వదలి అడవులకు వెళ్ళాడు. బహుశా అడవుల్లో ఏదో పరిష్కారం వుండివుండొచ్చు. ఈ మనుష్యు లకు అర్థంకానిదీ, అందనిదీను.

ఆ ఊరికి అయిదుమైళ్ళనించే అడవి ప్రారంభ మవుతుంది. పోనుపోనూ దట్టమైన కీకారణ్యం. ఇంకా లోపలికిపోతే క్రూరమృగాలు వున్నాయని, ఇంకా ఏదో భయంకరమైన రక్తపిశాచి వుందనీ వినికిడి. ఓ క్షణం భయం కలిగినా రాజీవ్‌కి వెనక్కిరావడంకంటే భయపడి చచ్చిపోవడమే మేలనే తెగింపు వచ్చేసింది.

ఇక ఆ వూహతో ఎక్కడలేని ధైర్యంవచ్చి అడివిలోకి నడిచాడు. దట్టమైన నల్లటి చెట్లు చీకటి నీడలమధ్య గుండ్రటి చుక్కలు చుక్క లుగా వెన్నెల పడ్తోంది.

చల్లటి గాలి జలదరింప జేస్తూంది. పోను పోనూ దారి మాయమైంది. అన్నీ ముళ్ళ డొంకలు, కాళ్ళకు అడ్డం పడుతూ తీగెలు.


ఓ బుల్లి తెల్ల కుందేలు గెంతుతూ వొచ్చి రాజీవ్‌ను చూసి ఆగిపోయింది. మెరుస్తున్న కళ్ళతో రాజీవ్ కేసి విచిత్రంగా చూస్తోంది. ఒక్కక్షణం ఎంతో ముచ్చటేసింది దాన్ని చూసి. వెన్నెల్లో మెత్తగా దూది ముద్దలా వుంది.

దగ్గిరి కెళ్ళాడు. అయినా అది అట్లే కదలక మెదలక రాజీవ్‌నే చూస్తోంది.

మెల్లగా చేతుల్లోకి తీసుకున్నాడు. రాజీవ్ దాన్ని ఇంకా చాలా చిన్నపిల్ల, అందుకే అంత నిర్భయం అని అనుకుంటుండగానే.

హఠాత్తుగా వెనకాల ఘల్లుమంటూ గజ్జెల శబ్దంలా వినిపించింది. రాజీవ్ శరీరం భయంతో కట్టెలా బిగుసుకు పోయింది. వెంట్రుకలు నిక్క బొడుచుకున్నాయి.

'ఏమిటి ఇది రక్త పిశాచా కొంపదీసి'' కదలకుండా అలాగే నిల్చున్నాడు. చేతుల్లోంచి కుందేలు పిల్ల దూకి పారిపోయింది.




**ఉత్తరం**

"నేను నాటకంలో ఒక ముఖ్య పాత్ర ధరిస్తున్నానోయ్?"

"హీరోనా?"

"కాదు"

"పోస్ట్‌మేన్"

"అది అంత ముఖ్య పాత్రా?"

"అవును"

"ఎలా?"

"తెర తీయడంతోనే నేను వచ్చి పోస్ట్ అని అరిచి ఒక ఉత్తరం ఇచ్చి వెళతాను, ఆ తరువాత నాటకమంతా ఆ మీద ఆధారపడి నడుస్తుంది."

రాజీవ్ భయంతో కళ్ళు గట్టిగా మూసుకుని ఎదురుచూస్తున్నాడు ఆ పిశాచి వచ్చి తన మెడను కొరికి రక్తం తాగుతుందని. అతని ఆలోచనలన్నీ అతడి మెడమీదే వున్నాయి. అయిదు నిమిషాలు గడిచిపోయాయి. మళ్ళీ ఏ అలికిడీ కాలేదు. నిదానంగా భయం భయంగా వెనక్కి తిరిగి చూశాడు. మళ్ళీ చప్పుడయింది. ఈసారి రాజీవ్‌కు భయం బదులు నవ్వొచ్చింది.

పక్కన చెట్టుకొమ్మ మీద ఓ కోతి కూర్చుని వుంది. ఆగి ఆగి అది కొమ్మల్ని వూపుతోంటే ఎండిన కాయలు అలా శబ్దం చేస్తున్నాయి.

నిజంగా తను భయపడి వెనక్కి పరిగెత్తి వెళ్ళుంటే రేపట్నుంచి అడవిలో ఓ గొర్రెల భూతం వుందని ప్రచారం చేసేవాడు. అంతా నమ్మేవాళ్ళు.

ఇంతేనా మనిషి నమ్మకానికి, భయానికి వున్న స్థానం. రాజీవ్‌లో వయసుకు మించి ఆలోచనలు రావడం ప్రారంభించాయి అనుభవం వల్ల. అలాగే ముందుకు సాగుతున్నాడు చుట్టూ చూసుకుంటూ చాలా నిర్భయంగా.

ఇప్పుడు రాజీవ్‌లో భయమనేది పూర్తిగా తుడుచుకుపోయింది. తెల్లారిన తరువాత చీకటి మాదిరి ఎంతో సంతోషంగా గెంతుతూ ముందుకు పోతున్నాడు.

ఓపిట్ట రెక్కలు టపటపలాడించుకుంటూ ఎగిరిపోయింది. ఓ అడవిపిల్లి చెట్టు కొమ్మ లోంచి గట్టిగా అరచింది. ఓ చిన్నకొమ్మ తన చిగుళ్ళతో రాజీవ్ బుగ్గనుతడిమింది. రాజీవ్‌లో ఏదో చెప్పలేని ఆనందం పొంగిపొర్లుతోంది.

ఇప్పుడు తన గొంతెత్తి అరిస్తే ఆగిపోదా యుద్ధం? తుపాకుల్లో బుల్లెట్లు అడుగులు ముందు కెయ్యగలవా? ట్రిగ్గర్లు వెనక్కిరాగలవా? అంతా ఎక్కడివక్కడే బిగుసుకుపోదా?

తూర్పున తెల్లబడటం ప్రారంభించింది. పక్షులు నిద్రలేచి గూళ్ళను సర్దుకుంటున్నాయి. బయటకు వెళ్ళిరావడానికి మెల్లిమెల్లిగా అడవి నిద్రలేస్తోంది. ఉత్తరాన చుక్క పొడిచింది.

మెల్లగా ప్రపంచంలోకి వెలుతురు వస్తుంటే

## ప్రసిద్ధి

కేరళ దేనికి ప్రసిద్ధి? బాలుని అడిగాడు మాష్టారు.

"నాకు తెలీదండి"

తెలియదా, మనకు కొబ్బరి నూనె ఎక్కడ్నుంచి వస్తుందను కున్నావ్? కోపంగా అడిగాడు మాష్టారు.

"ఆ సంగతి తెలియదు కానండి మేం మాత్రము మా పక్కింటి తాయారమ్మ దగ్గ ర్నుంచి తెచ్చుకుంటాం అన్నాడు కొంటెగా.

---

చల్లగాలి జయ్యిన వీస్తూ కొత్త కాంతికి స్వాగతం పలుకుతోంది. తూర్పున మారుతున్న రంగుల్ని గమనిస్తూ ఇంకా అడవి లోపలికి పోతున్నాడు రాజీవ్.

ఇంతలో....కొంచెం దూరం నించి సన్నగా వయొలిన్ రాగం వినిపించింది ఆ రాగంనిండా సంతోషం. చెవులు రిక్కించి విన్నాడు. దూరంగా ఆ పెద్దచెట్ల వెనకాల్నుంచి వస్తోంది.

ఆశ్చర్యమేసింది రాజీవ్‌కి. ఈ అడవిలో వయొలిన్ రాగమెలా వచ్చింది? అనుకుంటూ ఆ వైపుకు అడుగులేచాడు.

వెళ్తారు పడి ఓ పక్క మెరుస్తున్న చెట్ల మొదళ్ళ కింద ఓ పండు వృద్ధుడు వొణికే చేతుల్తో ఆ చలిగాలిలో కళ్ళు మూసుకుని ఓ పాత వయోలిన్ వాయిస్తున్నాడు. నెరిసిన గెడ్డం పొడవాటి వెంట్రుకలు పాల నురుగుల్లా అల్లల్లా కదులుతున్నాయి.

రాజీవ్ దగ్గరి కెళ్ళగానే రాగంఆగిపోయింది. ఆ వృద్ధుడి చేతివేళ్ళు నిలచిపోయాయి, గాలి ఆగిపోగానే వూగడం మానేసిన చెట్టుకొమ్మల మాదిరి.

"రా! బాబూ !!"

తనను చూడకుండానే పిలుస్తున్న ఆ ముసలాడి పిలుపుకి రాజీవ్‌కి ఆశ్చర్యమేసింది. తనొస్తానని తెలుసా ఈ తాతకి?

"రా....! ఇలారా బాబూ" తల వెనక్కి తిప్పి రాజీవ్‌కేసి చూస్తూ పిలిచాడు. మొహంలో బోసి నవ్వు, మెరుస్తున్న కళ్ళు. రాజీవ్ వెళ్ళి ఎదురుగా కూర్చున్నాడు.

"యుద్ధాలెందుకు జరుగుతాయో తెల్సా బాబూ?"

రాజీవ్‌కి పట్టలేనంత ఆశ్చర్యంగా వుంది. ఇతనికెట్లా తెలిశాయి తన ఆలోచనలు.

"నాకెట్లా తెలిసిం దనుకుంటున్నావా?" వృద్ధుడి మొహంనిండా నవ్వు.

దిగ్భ్రమ చెందేడు రాజీవ్.

వృద్ధుడు మెల్లిగా వొణుకుతున్న చేతిని ముందుకుసాచి రాజీవ్ తల నిమిరాడు.

"చూడు బాబూ! ప్రపంచంలో యుద్ధాలకు కారణం మనిషి తన తోటి మనిషిని ప్రేమించక పోవడమే. తనను మరచిపోయి ఇతర్లని ప్రేమించగలిగిన మనుష్యులు కావాలి బాబూ ఈ ప్రపంచానికి."

"అదెలా సాధ్యపడుతుంది?"

"ఏముందీ....ప్రేమించడమే ప్రపంచాన్ని."

"అది మనల్ని ప్రేమించకపోయినా?"

"ఆఁ ప్రేమించకపోయినా నువ్వు ప్రేమించి చూడు ఆ తర్వాత యుద్ధాలు జరుగుతాయేమో, నిన్ను కలవర పెడతాయేమో."

రాజీవ్‌కి తాత మాటల్లో ఏదో నిజం ధ్వనిస్తోంది, తాత వెనకాల వుదయిస్తున్న సూర్యుడిలా.

"మరి నువ్వెందుకు తాతా ఇక్కడున్నావ్, ఈ మారుమూల ప్రపంచాన్నంతా వదిలి పాడుకుంటూ, వయోలిన్ రాలుగా వాయించుకుంటూ."

"ఈ రాగం ముసలిదయిపోయింది బాబూ. ఇంకో కొత్త రాగాన్ని అందించడానికే ఈ ముసలి వయొలిన్. ఇంకా ఆఖరి తీగెను తెగనీకుండా వొణుకుతూ పలుకుతోంది."

ఆ వృద్ధుడి మాటల్లు కొన్ని అర్థం కాకపోయినా రాజీవ్‌కు లోపల ఏదో అర్థం చేయిస్తోంది.

వృద్ధుడు "రా నాతో" అంటూ ముందుకు కదిలాడు. ఇంకా లోపలికి తీసుకెళ్ళాడు.

అక్కడో కొలను, చల్లని నీళ్ళతో.

విస్తుపోయాడు రాజీవ్. అక్కడో ఆవు గడ్డి మేస్తుంటే ఓ పులి దాని నీడలో పిల్లలకు పాలిస్తోంది. కొంచెం దూరంలో లేళ్ళు ఆడుకుంటున్నాయి. [illegible]మైన రంగు రంగుల పక్షులు నిర్భయంగా సంచరిస్తూ రాజీవ్ భుజం మీద కూర్చోవడానికి ప్రయత్నిస్తున్నాయి. అక్కడ ఎంతోతేలిగ్గా అనిపించింది వాతావరణం రాజీవ్‌కి. తన ఒళ్ళు దూదిపింజెలా అనిపిస్తోంది. తను అనుకుంటే అక్కడ గాలిలోకి ఎగరగలడేమో. కానీ ఎందుకో అనుకోలేక పోయాడు. తాత రాజీవ్ వైపు చూసి చల్లగా కొలను నీళ్ళలా నవ్వేడు.

తన వయోలిన్ భుజానకానించుకుని ఏదో ఓ తెలీని రాగాన్ని శృతి చేశాడు. అన్నీ ఆ రాగానికి లయగా గాలి మాదిరి, మైనం మాదిరి కరిగి కదుల్తున్నట్టనిపించింది రాజీవ్‌కి.

ఆ రాగం కూడా అక్కడి గాలి మాదిరి, నీళ్ళ, నేల మాదిరి అనివార్యమైన అంశంగా తోచింది రాజీవ్‌కి. తాత చటుక్కున రాగాన్ని ఆపి....

"చూడు రాజీవ్! ఇంక వెళ్ళు బాబూ ఇంటికి. అమ్మా, నాన్న కంగారు పడుతుంటారు."

* * * *

ఆ రాత్రి జరిగింది నిజమేనా అని ఇప్పటికీ అనుమానం ఆర్మీ జనరల్ రాజీవ్ సాహెబ్‌కి.

అడవి గొంతును మానవ జీవితం ఎంతగా నొక్కేస్తుంది అని నవ్వుకుంటాడు. ●

---



## స్కూళ్ళు మళ్ళీ నోళ్ళు తెరిచాయ్!!

— 'రాంగి'



చదువుల సంబరాల కివి తొలి
రోజులు
వెరలెరుగని బాల్యపు తోటలో
విరజాజులు!

పసివాడని చూపులు ఆకాశ
పథం వైపు
భవితవ్యం మాత్రం రూపు
తెలియని రేపు!